అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 160 | గురువారం 8 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# పోలవరం వద్ద ఐకానిక్ వంతెన ప్రాజెక్టు చేపట్టండి



## అమరావతి ఓఆర్ఆర్ కు పూర్తి సహకారం అందించండి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, న్యూఢిల్లీ, అక్టోబరు 8):**

పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన ప్రాజెక్టు చేపట్టేందుకు సహకారం అందించాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన ముఖ్యమంత్రి వివిధ అంశాలపై విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఏపీ రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్ఆర్ రాజధాని ప్రాంత అభివద్ధికి అత్యంత కీలకం అవుతుందని సీఎం పేర్కొన్నారు.రాష్ట్రానికి సంబంధించిన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ వాటికి కేంద్రం నుంచి ఆమోదాలు, నిధులు, అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర తీర ప్రాంత అభివద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దష్టి సారించాలన్నారు. తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని సిఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని సీఎం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం

-- మంత్రి లోకేశ్



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 8):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా 34 శాతంపై స్థానాలను బీసీలకు ఇచ్చి తీరుతామని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి గురువారం మంత్రి లోకేశ్ వచ్చి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో పూర్తి స్పష్టతతో ఉన్నట్లు చెప్పారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా.. 'రిజర్వేషన్లు ఖరారు కాకుండా అభ్యర్థిని ప్రకటించిన ఘనత గొడ్డలి పార్టీకే దక్కింది. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు వారు చేస్తున్న కుట్రలు అందరూ చూస్తున్నారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. స్థానిక ఎన్నికల తర్వాత కాలపరిమితి పూర్తయిన నామినేటెడ్ పదవుల భర్తీపై సమీక్షిస్తాం. పని చేసిన వారికే నామినేటెడ్ పదవుల రెన్యువల్ ఉంటుంది" అని లోకేశ్ అన్నారు.

# స్టింగ్ ఆపరేషన్..

## కర్ణాటక మంత్రుల్లో గుబులు

### ముందుగా హెచ్చరించిన సీఎం డీకే శివకుమార్

**(అంకుశం, బెంగళూరు, సెప్టెంబర్ 8):**

సీం డీకే శివకుమార్ హెచ్చరికల కారణంగా కర్ణాటక మంత్రుల్లో కొందరికి గుబులు నెలకొంది. బీజేపీ, జనతాదళ్ స్టింగ్ ఆపరేషన్ చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే విషయాన్ని సీఎం డీకే శివకుమార్ ఈ సందర్భంగా కొందరు మంత్రులను హెచ్చరించారు. రానున్న విధానసభ ఎన్నికల నేపథ్యంలో భాజపా, జనతాదళ్ ప్రత్యేక ఏజెన్సీలను దిల్లీ నుంచి రప్పించి మంత్రివర్గంలో కీలకమైన మంత్రులపై నిఘా పెట్టాయన్నారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులపై నిఘా పెంచినట్లు సమాచారం అందిందని వివరించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పటికే 40 మంది ఎమ్మెల్యేల ఆదాయ వనరులపై ఆరా తీసిన ఈడీ రానున్న రోజుల్లో మంత్రులనూ వేధించే అవకాశం ఉందన్నారు




## సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే స్థానిక ఎన్నికలు

## ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పునేఠా

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 8):**



సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్రపునేఠా వెల్లడించారు. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, జిల్లా అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. స్థానిక ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్టు పునేఠా తెలిపారు. రెండు నెలలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికలకు అధికారులందరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బ్యాలెట్ పేపర్ విధానంలోనే ఎన్నికలు జరుగుతాయని

# రంగయ్య అవగాహన లేకుండా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదు

**కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ నాయకులు**



ఆధునిక యంత్రాలతో... వ్యవసాయం మరింత సులభతరం. కళ్యాణదుర్గం ప్రాంతం, రాయలసీమ పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా రంగయ్య మాట్లాడటం తగదని మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ల లక్ష్మీదేవి రమేష్, జూనియర్ నాయకుడు మోదేపల్లి మల్లికార్జున, మాజీ జెడ్పీటిసి కరణం రామ్మోహన్ చౌదరి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వైపి రమేష్, మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ, టి ఆర్ తిప్పేస్వామి, శ్రీరాములు తదితరులు పేర్కొన్నారు. అనంతపురం ఎస్ ఆర్ గ్రాండ్ సమావేశ భవనములు మీడియాతో మాట్లాడుతూ రాయలసీమకు నిజంగా ద్రోహం చేసింది ఎవరో ప్రజకు తెలుసన్నారు.గత ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి ఉంటే రైతులు, ప్రజలు కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. రాయలసీమ ప్రాంతంలోని పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని, పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. విమర్శలు చేస్తున్నరంగయ్యకు మతిభ్రమించినట్లు ఉందని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ పరికరాలకు కనీసం సబ్సిడీ కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రాయలసీమను మరింశీత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రకాశం, మార్కాపురం జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతాన్ని అనుసంధానం చేస్తూ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి రూ.లక్ష కోట్లు కేటాయించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. దీని ద్వారా ఉద్యాన పంటలకు మరింత ఆర్థిక విలువ కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తిరుపతిలో శాశ్వత ఐఐటీ క్యాంపస్ ఉందనే విషయం కూడా తెలియకుండా రంగయ్య మాట్లాడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పటికీ కనీస సౌకర్యాలు, అనుబంధ ఆసుపత్రుల ఏర్పాటుపై తగిన శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. దీనివల్ల వైద్య విద్యను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలే బహిరంగంగా చెబుతున్నారని, ప్రభుత్వం చేపడుతున్న పనుల గురించి నాయకులు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. అయినా తలారి రంగయ్యకు ఎప్పుడైనా ఎక్కడైనా సిద్ధమన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని రంగయ్యకు టీడీపీ నాయకులు సూచించారు.

# ఆధునిక యంత్రాలతో... వ్యవసాయం మరింత సులభతరం.

**చిలమత్తూరులో కష్టం హైరింగ్ సెంటర్.**

**పాల్గొన్న జనసేన మండల అధ్యక్షులు ప్రవీణ్.**





**చిలమత్తూరు**

చిలమత్తూరు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు మహిళా సంఘాల ఆధ్వర్యంలో సిహెచ్సి సెంటర్ ఓపినింగ్..ఈ కార్యక్రమంలో మహిళ రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు అదేవిధంగా టీడీపి కన్వీనర్ శ్రీనివాసులు జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్.మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా రైతులకు వ్యవసాయానికి కావాల్సిన ఆధునిక యంత్రాలు ట్రాక్టర్లు, రోటవేటర్లు, యంత్రాలు, డ్రోన్ స్ప్రేయర్లు వంటి ఎక్కువగా ఖరీదైన పరికరాలను కొనలేని పరిస్థితిలో రైతులు ఉంటారు కాబట్టి అలాంటి యంత్రాలను మన రైతు మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వమే అందించి, ఒక సెంటర్ గా ఏర్పాటు చేసి తక్కువ అద్దెకు రైతులకు ఇచ్చే విదంగా ఈ కస్టమ్ హైరింగ్ సెంటర్ను ఏర్పాటు చేసి లక్షల రూపాయల యంత్రాలను కొనకుండా గంటల లెక్కన తక్కువ అద్దెకు రైతులుతెచ్చుకోవచ్చు.ఈ సెంటర్లను నడిపే బాధ్యత మన రైతు మహిళా సంఘాలకే ఇవ్వడం వల్ల మహిళలకు నెల నెలా ఆదాయం వస్తుంది, వారు ఆర్థికంగా బలపడతారు.

కూలీల కొరత ఉన్న ఈ రోజుల్లో యంత్రాలతో పని త్వరగా పూర్తవుతుంది నాయకులు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ ఆలోచన మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ - రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్ముతారు. అందుకే రైతులకు యంత్ర పరికరాలు, మహిళలకు ఉపాధి రెండూ కలిసేలా ఈ గొప్ప పథకాన్ని తీసుకొచ్చారు.ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, మన గ్రామంలో కూడా త్వరలోనే ఈ సెంటర్ ఏర్పాటు చేసుకునేలా కృషి చేద్దామని కూటమి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ లాంగ్వేజ్ పై...

# లేటెస్ట్ "గంధం "టెక్నాలజీ..!!








**గోరంట్ల,**

విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా, చురుకుగా మరియు సాంకేతికత ఆధారంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువ ఆవిష్కర్త గంధం ధీరజ్ రూపొందించిన 'క్విజ్క్వెస్ట్' ప్రశ్నోత్తర అభ్యాస వేదికకు ఎస్ఏపీఎస్ ప్రభుత్వ సహాయ జూనియర్ కళాశాల, గోరంట్లలో పైలట్ కార్యక్రమంగా శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఎన్. చెన్నకేశవ ప్రసాద్ క్విజ్క్వెస్ట్ వెబ్సైట్ను ప్రారంభించారు. అలాగే ఎస్ఏపీఎస్ ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ గారు క్విజ్క్వెస్ట్ బ్రోచర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంధం ధీరజ్ క్విజ్క్వెస్ట్ పనితీరును వివరించి, విద్యార్థులతో ప్రత్యక్ష ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఒకేసారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, వెంటనే ఫలితాలను తెలుసుకోవడం, తమ ప్రతిభను అంచనా వేసుకోవడం, అధ్యాపకులు విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం వంటి సదుపాయాలను ప్రదర్శించారు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఉపయోగపడే వినూత్న సాంకేతిక వేదికను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించాలన్న ధీరజ్ ఆలోచనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులకు ఉపయోగపడే పరిష్కారాలను రూపొందిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తి, చురుకుదనం మరియు పోటీతత్వాన్ని పెంపొందించడంలో క్విజ్క్వెస్ట్ వంటి వినూత్న ప్రయత్నాలు ఉపయోగపడతాయని తెలిపారు. యువత సాంకేతికతను సమాజానికి, విద్యారంగానికి ఉపయోగపడే విధంగా వినియోగించడం అభినందనీయమని పేర్కొంటూ ధీరజ్ను అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ మాట్లాడుతూ, క్విజ్క్వెస్ట్ పైలట్ పరీక్షకు తమ కళాశాల వేదిక కావడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకుల నుంచి లభించే సూచనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ వేదికను మరింత మెరుగుపరచుకోవచ్చని అన్నారు. విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చే ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్విజ్క్వెస్ట్ ద్వారా ప్రత్యక్ష ప్రశ్నోత్తర పోటీ నిర్వహించి, విద్యార్థుల స్పందనను పరిశీలించారు. పైలట్ కార్యక్రమం ద్వారా వాస్తవ తరగతి గది వాతావరణంలో క్విజ్క్వెస్ట్ పనితీరు, విద్యార్థుల భాగస్వామ్యం, అధ్యాపకుల అనుభవం తదితర అంశాలను పరిశీలించి, వారి సూచనల ఆధారంగా అవసరమైన మార్పులు, మెరుగుదలలు చేయనున్నట్లు గంధం ధీరజ్ తెలిపారు.తన ప్రయత్నానికి సహకరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ కి, ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ కి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ కి, అధ్యాపకులు మరియు విద్యార్థులకు ధీరజ్ కృతజ్ఞతలు తెలిపారు.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు గంధం ధీరజ్ను అభినందిస్తూ, క్విజ్క్వెస్ట్ మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించి విద్యార్థులకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## అనంతలో విజయ్ కుమార్ కు ఘన స్వాగతం



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 8** అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చినలి=మాూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు. గురువారం అనంతపురం నగరంలోని ఆర్డీటీ అతిథి గృహంలో =మాూ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) గారిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## కుమ్మరి సంఘం జిల్లానాయకులు

**మదనాపు పోలప్ప కు ఘనంగా నివాళులు**

**వృద్దులకు అన్నదానం**



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 8** జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మదనాపు పొలప్ప కు కుమ్మరి సంఘం వారు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన జ్ఞాపకార్థం మదనాపు కుటుంబ సభ్యులు ధర్మవరం మండలం గొట్లూరు విశ్వశాంతి అనాధ ఆశ్రమం లో వృద్దులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో బత్తలపల్లి ఎమ్. రామాంజనేయులు, శ్రీ మతి ఎమ్ లక్ష్మి నరసమ్మ, ఎమ్. పవన్ కుమార్ శ్రీ మతి సునీత శ్రీ మతి మౌనిక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.కుమ్మరి సంఘానికి పోలప్ప చేసిన సేవలు మరువలేనిది అన్నారు

## న్యాయ అవగాహన సదస్సులో

## పాల్గొన్న జడ్జి వంశీకృష్ణ

**జడ్జి వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 08:** అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద మండల న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.గురువారం "రాజీమార్గమే రాజమార్గంలి అనే నినాదంతో జడ్జి వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించి, ప్రజలకు మధ్యవర్తిత్వం (మీడియేషన్) ద్వారా కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఉధృతంగా మారిన

## కాంట్రాక్ట్ వైద్య ఆరోగ్య నర్సుల సమ్మె




**అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్:8:** అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఉధృతంగా మారింది.కాంట్రాక్ట్ నర్సులు,ఇతర వైద్య సిబ్బంది తమను రెగ్యులర్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,100% గ్రాస్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కొందరు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు మాట్లాడుతూ కరోనా వంటి మహమ్మారి కాలంలో మా ప్రాణాలు తెగించి పని చేశామని,మాకు కుటుంబాలు ఉన్నాయి అన్న సంగతి మర్చిపోయి ఆసుపత్రిలోనే ఉండే వాళ్ళమని అలాంటి సమయంలో దేశ సేవలో భాగస్వాములైన మమ్మల్ని గుర్తించకపోవడం చాలా బాధాకరమని మా న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు చేయకపోతే సమ్మె ఇంకా ఉధృతం అవుతాదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకునే కుట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబు ....



**అంకుశం న్యూస్,ఆంధ్రప్రదేశ్,అక్టోబర్ : 8** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు.రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించకపోతే నామినేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని అంబటి ఆరోపించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తాజాగా మాట్లాడుతూ,తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని విమర్శించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌ను కలిసి వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశామని, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత గణనీయంగా పెరిగింది. అలాగే, వైఎ?స్సార్‌సీపీ ప్రజాదరణ పెరుగుతోంది. నిజాయితీగా ఎన్నికలు జరిగితే చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయ నిర్మాణం కోసం తమ ప్రభుత్వ హయాంలో రెండెకరాల భూమిని కేటాయించామని అంబటి తెలిపారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణం పూర్తయ్యే దశలో భవనాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కోర్టు నోటీసు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని తహసీల్దార్ నోటీసు ఇచ్చారని, స్మశానవాటిక కోసం భూమిని స్వాధీనం చేసుకుంటామని అందులో పేర్కొన్నారని తెలిపారు. ఇదే సమయంలో చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్నప్పటికీ, ఆయన కోర్టును ఆశ్రయించి ఇంటి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు అంబటి రాంబాబు తెలిపారు. ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు

# పీఎం సూర్య ఘర్ పథకం పనులను వేగవంతం చేయాలి

### ప్రజలు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఈ శేషాద్రి శేఖర్..




**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 08:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా పనులను వేగవంతం చేయాలని అనంతపురం ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 7 నుంచి 9వ తేదీ వరకు పీఎం సూర్య ఘర్ సేవా సేతు అభియాన్ శిబిరాలను నిర్వహించారు. ప్రతి సబ్ డివిజన్‌లో ప్రత్యేక ్రామీా+ స్టాల్/కియోస్క్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్/గ్రీవెన్స్, ఎంపానెల్డ్ వెండర్లు, బ్యాంకర్ల కోసం ప్రత్యేక డెస్క్‌లను ఏర్పాటు చేశారు.

– ఈ సందర్భంగా ూ్రూాణజూ అధికారులు, బ్యాంకర్లు, ఎంపానెల్డ్ వెండర్లు, వినియోగదారులు మరియు పథకం లబ్ధిదారులతో పరస్పర చర్చలు నిర్వహించి, పథకం ప్రయోజనాలు, సబ్సిడీ, దరఖాస్తు విధానం, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటికే సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారులతో వారి అనుభవాలను పంచుకునేలా కార్యక్రమాలు నిర్వహించారు.

– ప్రజలు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఈ సూచించారు. సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈలు రమేష్, రవిశంకర్ (వీ=ు), రాజేష్ (విజిలెన్స్), శ్రీకాంత్ రెడ్డి (కన్‌స్ట్రక్షన్), విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు, వెండర్లు, వినియోగదారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ ఎండిని కలిసిన కదిరి బీసీ ఉద్యోగుల ప్రతినిధులు



అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:8:విజయవాడ ఆర్టీసీ హౌస్ లో ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్ ని కదిరి ఏపీఎస్ ఆర్టీసీ నూతనంగా ఏర్పాటైన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిశారు.ఎండి శివప్రసాద్ ని ఏపీ ఎస్ పి.టి.డి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు,ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో కదిరి డిపో నూతన కమిటీ అధ్యక్షులు పి.శంకరప్ప,సహాయ కార్యదర్శి రామ్మోహన్,ప్రచార కార్యదర్శి అనిల్ సింహ,ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జునులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎండికి బొకేలు అందజేసి శాలువతో సత్కరించారు.కదిరి డిపోలో పనిచేస్తున్న వెనుకబడిన తరగతుల ఉద్యోగులు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు.ముఖ్యంగా స్థానిక అధికారులు కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యా వైఖరిని,కార్మికుల సమస్యల పరిష్కరించడంలో వారు చూపుతున్న ఆలస్యాన్ని వివరించారు.సమస్యలు పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.ప్రతినిధులు అందజేసిన వినతిని ఎండి శివప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఆర్టీసీ ప్రగతిలో బీసీ ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు.కదిరి డిపోలో ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని,స్థానిక అధికారులు కార్మిక సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించేలా తగిన ఆదేశాలు అధికారులకు జారీ చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు.బిసి ఉద్యోగుల ప్రతినిధులు ఎండికి కృతజ్ఞతలు తెలిపారు.

## వలిమా వేడుకు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**అంకుశం న్యూస్,నల్లమాడ,అక్టోబర్:8:** పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలోని షాదీఖానాలో టీడీపీ కార్యకర్త హనీఫ్ ఖాన్ కుమారుడు మహ్మద్ సాజిద్ ఖాన్,సాధిక వివాహం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన వలిమా కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.వధూవరుల కుటుంబ సభ్యులను కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ వలిమా వేడుకలో నల్లమాడ మండల కన్వీనర్ మైలే శంకర,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,సలాం ఖాన్,పుట్ల రవీంద్ర,మైలే రామచంద్ర,పటాన్ బాబావాలి,రషీద్ ఖాన్,సి.రాజారెడ్డి,అరవింద్ బాబు,నాగే నాయక్,అబ్బాస్ ఖాన్,మణి కుమారి,ఎన్ నరసింహులు,ఎక్స్ ఎంపీటీసీ చంద్ర,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, కుటుంబ సభ్యులు,బంధువులు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో మృతిచెందిన ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..లి

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ '08 :** అనంతపురం జిల్లాలోనిఊరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్ మండలం, ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ అయిన సి.ప్రశాంత్ కుమార్ 19.09.2026న గుండెపోటుతో మృతిచెందారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుండెపోటుతో మృతిచెందిన ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ కుటుంబానికి అండగా ఉండేందుకు 80,000 రూపాయల ఆర్థిక సాయాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఏ.పి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర కోశాధికారి దివాకర్ రావు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎన్నికల ఆపరేటర్ అధ్యక్షుడు ఎ.ఇంథియాజ్, ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యరావును మర్యాద పూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర



**అంకుశం న్యూస్,పుట్టపర్తి,అక్టోబర్:8:** పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యరావును వడ్డెర సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాణిక్యరావుతో ఆయన కొద్దిసేపు సమావేశమై పలు అంశాలపై చర్చించారు.సమాజంలో శాంతిభద్రతలు,ప్రజల భద్రత,సామాజిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర పేర్కొన్నారు.వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,చట్టపరమైన పరిధిలో పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలు పోలీస్ శాఖ పై నమ్మకంతో తమ సమస్యలను తెలియజేసే విధంగా మరింత స్నేహపూర్వక వాతావరణం ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాణిక్యరావు మాట్లాడుతూ ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేసినట్లు సమాచారం.ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే చట్టపరమైన మార్గాల్లో పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యే సమావేశం...

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంతో పనిచేస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి..





**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్ : 8** స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో కీలక నాయకులతో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర మంత్రి సవితమ్మ, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారితో అనంతపురం నియోజకవర్గంలో పార్టీ పరంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు, స్థానికంగా నెలకొన్న పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తలు మరింత సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అనంతపురం స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్, మున్సిపాలిటీ స్థానాలతో పాటు పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## అడవులను సంరక్షించండి వన్యప్రాణులను కాపాడండి

### హరీష్ స్కూల్లో వన్యప్రాణుల వారోత్సవాలు



**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:8:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎం.ఎస్.కిరణ్ అధ్యక్షతన గురువారం అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు"వన్యప్రాణుల ప్రాముఖ్యత – వాటి సంరక్షణ"అనే అంశంపై వక్తృత్వ,వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఓబులేసు మాట్లాడుతూ వన్యప్రాణులు భూమిపై జీవవైవిధ్యాన్ని కాపాడటంతో పాటు మానవ మనుగడకు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటం నుండి ఆర్థిక ప్రయోజనాల వరకు వన్యప్రాణుల ప్రాముఖ్యత ఎంతో ఉందని చెప్పారు.అడవులు,వన్యప్రాణుల సంరక్షణ కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకొచ్చాయని,వన్యప్రాణుల కేంద్రాలు,జాతీయ పార్కులు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.దీనివల్ల ప్రభుత్వాలకు ఆదాయం రావడమే కాకుండా,స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోందని చెప్పారు.కాగా ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు వృక్షాలుగా మారి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సకాలంలో వర్షాలు కురుస్తాయని చెప్పారు.పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు.అనంతరం వక్తృత్వ,వ్యాసరచన పోటీల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ అవకాశం కల్పించిన ప్రిన్సిపాల్ కిరణ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామేశ్వరమ్మ,బీట్ అధికారులు అనిల్ కుమార్,ప్రదీప్ తేజ,రేణుక,స్రవంతి, సుబ్రమణ్యం,హరి ప్రసాద్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే టీడీపీ లక్ష్యం

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుపూల నాగరాజు

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 8** బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ గారు బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు తీసుకున్న నిర్ణయాలు, విధానాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 34 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని పూల నాగరాజు పేర్కొన్నారు. బీసీల రాజకీయ సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు దశాబ్దాలుగా ఉన్న 34 శాతం రాజకీయ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించడం ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇది బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై చేసిన రాజకీయ ద్రోహమని పూల నాగరాజు గారు విమర్శించారు. 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గడం వల్ల స్థానిక సంస్థల్లో బీసీలకు దక్కాల్సిన అనేక రాజకీయ అవకాశాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించిన గత ప్రభుత్వ విధానాలను బీసీ సమాజం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని పూల నాగరాజు గారు తెలిపారు. బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నదే టీడీపీ విధానమని స్పష్టం చేశారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోణంలో చూడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు దక్కాల్సిన రాజకీయ




అవకాశాలను కాపాడేందుకు ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించిన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని పూల నాగరాజు అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా రాజకీయ భాగస్వాములుగా చూడాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమని స్పష్టం చేశారు. బీసీలకు 34 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు బీసీ సమాజం అండగా నిలవాలని పూల నాగరాజు కోరారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం టీడీపీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బీసీలకు దక్కాల్సిన హక్కులు, రాజకీయ అవకాశాలను అడ్డుకునే విధానాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, జగన్ రెడ్డి తన వైఖరిని మార్చుకుని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నాలకు సహకరించాలని పూల నాగరాజు కోరారు. బీసీలకు 34 శాతం రాజకీయ ప్రాతినిధ్యం -- సామాజిక న్యాయం -- బీసీల సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ పాల్గొన్నారు.

# ఘనంగా 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' - 'జోష్' బృందాల ప్రారంభం

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి,అక్టోబర్,08:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సౌజన్యంతో అక్టోబర్ 8, 2026న 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా 'జోష్' (ఆరోగ్యం కోసం సంయుక్త బృందం) బృందాల జాతీయ, జిల్లా స్థాయి ప్రారంభోత్సవం మరియు 'టీబీ రహిత పంచాయతీల' సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంచార్జ్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సునీల్ కుమార్, డి.టి.ఓ డాక్టర్ అనుపమ జేమ్స్, ఎమ్.ఓ.డి.టి.సి డాక్టర్ జె. ప్రణయ్ మరియు టీబీ విభాగ సిబ్బంది హాజరయ్యారు. జిల్లా స్థాయిలో 'టీబీ ముక్త్ భారత్' కమిటీని ఖరారు చేస్తూ, క్లాస్-× బ్లాక్ నోడల్ అధికారుల నేతృత్వంలో 10 మంది సభ్యులతో కూడిన 'జీూాం' బృందాలను రంగంలోకి దించారు. వీ భారత్ వాలంటీర్లు, చీజజ క్యాడెట్లు, చీూా, వైద్య కళాశాలలు మరియు టీబీ విజేతల (ఎదీ జష్ట్రుఎజూఇశీఅం) భాగస్వామ్యాన్ని సమన్వయం చేసేలా ఋూా, జిల్లా యువజన అధికారి మరియు స్థానిక చీజజ కమాండింగ్ అధికారులకు అధికారిక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పంచాయతీ అధ్యక్షులు, మేయర్లు మరియు అవార్డు పొందిన పంచాయతీల సర్పంచులు/ప్రధాన్లను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది. క్లాస్-× నోడల్ అధికారులు, జీూాం బృంద సభ్యులందరూ 100% 'జీూాం' మొబైల్ అప్లికేషన్‌లో నమోదు పూర్తి చేసుకునేలా,




అలాగే అవగాహన/శిక్షణ సెషన్లను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. జీూాం బృంద సభ్యులకు క్షేత్రస్థాయి విధుల్లో ఉపయోగపడే ఫీల్డ్ కిట్లు, గుర్తింపు కార్డులు మరియు ×జుజ (సమాచార, విద్యా, ప్రచార) సామగ్రిని అందజేశారు.

ప్రధాన వేదిక వద్ద హై-స్పీడ్ ఇంటర్నెట్, ఆడియో-విజువల్ సిస్టమ్స్ మరియు హైబ్రిడ్ స్ట్రీమింగ్ సదుపాయాలను చీ×జ ద్వారా పక్కాగా ఏర్పాటు చేశారు.జిల్లాను త్వరలోనే టీబీ రహిత జిల్లాగా మార్చడానికి అధికారులు, వాలంటీర్లు మరియు ప్రజలు పునరంకితం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక భేటీ

**టిడిపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యే సమావేశం**

**పల్లా శ్రీనివాసరావుతో పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్:8:** స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో కీలక నాయకులతో సమావేశమయ్యారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర మంత్రి సవితమ్మ,సహచర ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో అనంతపురం నియోజకవర్గంలో పార్టీ పరంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు,స్థానికంగా నెలకొన్న పరిణామాలు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు మరియు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు.పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం,నాయకులు,కార్యకర్తలు మరింత సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయడం,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక దిశా నిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.అనంతపురం స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్,మున్సిపాలిటీ స్థానాలతో పాటు పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# తప్పిపోయిన ఐదేళ్ల చిన్నారిని మూడు గంటల్లో సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన హిందూపురం పోలీసులు

**అదనపు ఎస్పీ కె.వి.మహేష్ ఆధ్వర్యంలో ముమ్మర గాలింపు**

**గౌని మేకలపల్లి గ్రామంలో బాలిక ఆచూకీ గుర్తింపు**



**అంకుశం న్యూస్,హిందూపురం, అక్టోబర్:08:** హిందూపురం పట్టణానికి చెందిన ఓ ఐదేళ్ల చిన్నారి కనిపించకుండా పోయినట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హిందూపురం పోలీసులు వెంటనే స్పందించారు.విషయం జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ దృష్టికి వెళ్లడంతో,వెంటనే జిల్లాలోని పోలీసుల అధికారులను అలర్ట్ చేశారు.అదనపు ఎస్పీ కె.వి.మహేష్ పర్యవేక్షణలో సీఐలు ఆంజనేయులు,శివప్రసాద్,ఎస్ఐ నరేంద్ర, క్రైమ్ పార్టీ,ఇతర సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.బాలికకు సంబంధించిన సమాచారం,అందుబాటులో ఉన్న ఆధారాలు,పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా మూడు గంటల్లోపే రొద్దం మండలంలోని గౌని మేకలపల్లి గ్రామంలో బాలిక ఆచూకీని గుర్తించారు.వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు బాలికను సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసుల ప్రాథమిక విచారణలో హిందూపురం ఆసుపత్రులో బుధవారం 8:30 గంటలకు తప్పిపోయింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ,బాలికల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని,చిన్నారులు కనిపించకుండా పోయిన సందర్భాల్లో తల్లిదండ్రులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందిన వెంటనే అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి,చిన్నారుల ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాలికను సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడంలో చురుకుగా పనిచేసిన ఏ ఎస్ పి,సీఐలు ఆంజనేయులు,జనార్ధన్,జయ ప్రసాద్,ఎస్ఐ నరేంద్ర,రాజేష్ కియా ఎస్ఐ రాఘవయ్య ,సిబ్బంది జయరాం,షాకీర్,నాగార్జున,క్రైమ్ పార్టీ ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.తమ కుమార్తెను తక్కువ సమయంలోనే సురక్షితంగా గుర్తించి తమకు అప్పగించిన జిల్లా ఎస్పీకి,హిందూపురం పోలీసులకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.పోలీసుల వేగవంతమైన స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగాఉన్నాం..

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ కు వివరించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 08 :** అమరావతిలోని ఏపీ ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుంచి గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఐఏఎస్ (రిటైర్డ్) సమీక్ష నిర్వహించారు. – అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. ఎలెక్షన్ కమిషనర్ ఇచ్చిన ?ముఖ్యమైన సూచనలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. ?ముఖ్యంగా మెటీరియల్ ఏర్పాట్లు మరియు సంబంధిత రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంతరావు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఓంకార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదుపై సూపర్ చెక్

## అనంత జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 08 :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోనిరాప్తాడు మండలంలో ఖరీఫ్ 2026 సీజన్ లో నమోదు అయిన ఈ-పంట వివరాలను గురువారం క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పరిశీలన (సూపర్ చెక్) చేశారు. ఇందులో భాగంగా రాప్తాడు రెవెన్యూ గ్రామంలోని 337-4జూ సర్వే నెంబర్ లోని చీనీ, మరియు 337-4ఎలో చీనీ పంటలను జాయింట్ కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులతో వారు సాగు చేసిన పంటల వివరాలను జెసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకేశవులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల మండల వ్యవసాయ అధికారి, ఆయా రెవెన్యూ గ్రామాల విఆర్ఓ, విఏఓ, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ న్యాయం, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

## -అనంతపురం రూరల్ ఎస్డిపిఓ అశ్విన్ మణిదీప్ కాకుమాను



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 8** అనంతపురం రూరల్ నూతన సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా అశ్విన్ మణిదీప్ కాకుమాను ఐపీఎస్ గురువారం రాప్తాడు మండల కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్డిపిఓ డివిజనులోని సిఐలు, ఎస్సైలు, డీఎస్పీ కార్యాలయ సిబ్బంది ?పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన ఎస్డిపిఓ అశ్విన్ మణిదీప్ కాకుమాను విలేకరులతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల రహిత వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. విధుల్లో ఎక్కడా రాజీ పడకుండా నిష్పాక్షికంగా నడుచుకుంటామన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ముందస్తు నివారణ చర్యలు, నిరంతర నిఘా ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. ?అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అవగాహన, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# గర్భిణీలు,చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం- ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పూర్ణిమ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ 08:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని కపిలేశ్వరపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పూర్ణిమ సూచించారు. మారేడుబాక ఎస్సీ ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో పూర్ణిమ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలకు కూటమి నాయకుల చేతుల మీదుగా సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సీడీపీవో పూర్ణిమ వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి వాసు, మాజీ ఎంపీటీసీ పసలపూడి శ్రీనివాస్, రాయుడు గంగరాజు, వీఆర్వో రాముడు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అరుణాదేవి, కే. రాజరాజేశ్వరి, యు. సుందరజ్యోతి, విమలకుమారి, యు.కుమారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు అందించారు.